## పేదలకు అండగా ఎర్రజెండా.

### .సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్.ప్రభాకర్.



గూడూరు, (వుదయం ప్రతినిధి )మార్చి 22
పేదలకు అండగా ఎర్రజెండా ఉంటుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి. హెచ్. ప్రభాకర్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గాంధీ నగర్ శాఖ సమావేశం నిర్వహించారు. శాఖ కార్యదర్శిగా కురుగొండ శివ ను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ వందే ళ్ళ చరిత్ర గల పార్టీ సీపీఐ అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా సీపీఐ పోరాటం సాగించిందన్నారు. ప్రజ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు ఎర్రజెండా పోరాటం చేస్తుందన్నారు. ఈ సుదీర్ఘ వందేళ్ల పోరాటంలో ఎంతో మందికి పేదలకు భూములు పంచిందన్నారు. ఇప్పటికీ ప్రజా సమస్యల పై పోరాడుతూ ప్రభుత్వాలను నిలదీస్తుందన్నారు. నూతనంగా ఎన్నికైన శాఖ కార్యదర్శిని అభినందించారు. అనంతరం సీపీఐ పట్టణ కన్వీనర్ సునీల్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.పోరాటాలతోనే హక్కులను సాధించుకోవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరు ఐకమత్యంతో పనిచేసి పార్టీ అభివృద్ధికి , ప్రజ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. ఐ.టి. యు. సి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ , ఏ. ఐ. వై.ఎఫ్ మాజీ జిల్లా నాయకులు సి.వి.ఎల్ , ఏ. ఐ ఎస్. ఎఫ్ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొంత జీవితంలో ఒక వింత

- తన కష్టంతో ఎదిగిన నేత, రియాల్టర్
- నేడు వారికి మరో తీపి జ్ఞాపక రోజు



కావలి, మార్చి 22, వుదయం ప్రతినిధి:
తను ఓ పేదరికం నుంచి వచ్చి కష్టం అంటే ఏంటో చూచి అంచెలు అంచెలుగా ఎదిగి నేడు పది మందికి పని కల్పిస్తూ, పదిమందికి దానం చేసే గుణంతో ఎదిగిన ప్రముఖ నేత బొంత శ్రీనివాస్ యాదవ్ జీవితం ఓ చెప్పుకోతగ్గ వింతైన అనుభవంగా చూడగలం. కావలి పట్టణం పాతవూరు ప్రాంత నివాసి ప్రముఖ రియాల్టర్, టిడిపి నాయకులు బొంత శ్రీనివాస్ యాదవ్ ఓ ప్రస్తానం పూర్తి చేసుకుంటూ మరో జీవిత జ్ఞాపకంగా నేడు మరో వివాహ దినోత్సవం లోకి అడుగుతున్న శుభ సందర్భం. నేడు కావలిలో ఆయన సేవలు గుర్తించిన పలువురు శుభాకాంక్షలు తెలియజేసే సందర్భంగా పేదలకు పాలు సేవ కార్యక్రమాలు చేపడుతున్న వైనం కనిపిస్తుంది. తన చేతి కష్టాన్ని నమ్ముకొనీ, వ్యాపార వేత్తగా కష్టపడ్డాడు. కష్టమేంటో తెలుసుకొని మెట్టు మెట్టు ఎదిగాడు. ప్రతి మెట్టులోనూ తన కష్టాన్ని, ప్రతి మెట్టులోనూ తన అణుకువ తనాన్ని కలిపి ఈ స్థాయిలో నిలబడ్డాడు. తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకున్నాడు.ఈరోజు పెళ్లిరోజు జరుపుకుంటున్న బొంత శ్రీనివాస్ యాదవ్ సుగుణ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు.

## టిడిపి నూతన కమిటీ సమావేశం

టిడిపి నూతన కమిటీ సమావేశం



నెల్లూరు, మార్చి 22, వుదయం ప్రతినిధి:నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగింది. జిల్లా టిడిపి అధ్యక్షుడు బీద రవిచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లూరు పాలెం సర్కిల్‌లో మద్యం దుకాణాల మోత- ప్రయాణికులకు,ప్రజలకు నరకయాతన.




ఆత్మకూరు (వుదయం ప్రతినిధి )మార్చి 22వ తేదీ నెల్లూరు పాలెం సర్కిల్‌లో పరిస్థితి రోజురోజుకు దారుణంగా మారుతోంది. ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ప్రదేశాలు, ఇప్పుడు మద్యం దుకాణాల కోసం ఆక్రమించబడుతున్నాయి. అధికారులు చూస్తూ చూడనట్టు వ్యవహరిస్తుండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.
ఆత్మకూరు వైపు వెళ్లే మార్గంలో ఇప్పటికే ఉన్న మద్యం దుకాణం కారణంగా బస్ షెల్టర్ పూర్తిగా నిర్వీర్యమైంది. ప్రయాణికులు నిలబడటానికి స్థలం లేక రోడ్డుపై నిలబడాల్సి వస్తోంది. దీంతో ప్రమాదాల ముప్పు పెరిగింది.
ఇదే సమయంలో వింజమూర్ వైపు వెళ్లే మార్గంలో కొత్త బారు ఏర్పాటు కావడం పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది. బస్సుల కోసం వేచి ఉండే ప్రదేశం పూర్తిగా ఆక్రమించబడడంతో, మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
ఒకే సర్కిల్‌లో రెండు ప్రధాన దారులు మద్యం దుకాణాల వల్ల ప్రజలకు దాదాపు మూసుకుపోయినట్టే అయ్యాయి. జాతీయ రహదారిపై ఇలాంటి పరిస్థితులు నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది.
మహిళలు బహిరంగంగా నిలబడలేని పరిస్థితి ఏర్పడింది. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతోంది. ప్రజల భద్రత, గౌరవం పూర్తిగా ప్రశ్నార్థకంగా మారింది.
ఎక్సైజ్ నిబంధనల ప్రకారం నివాస ప్రాంతాలు, ఆసుపత్రులు, జాతీయ రహదారులకు సమీపంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయరాదు. అయినప్పటికీ ఇక్కడ ఆ నిబంధనలు అమలు కాకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.
స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా, సంబంధిత అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈ పరిస్థితుల్లో అధికారులు ప్రజల కోసమా, లేక వ్యాపార ప్రయోజనాల కోసమా పనిచేస్తున్నారన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.ప్రజలు మౌనంగా ఉన్నారని సమస్యను చిన్నచూపు చూడటం ప్రమాదకరం. చరిత్ర చెబుతోంది---ప్లేగు వంటి వ్యాధులను మొదట నిర్లక్ష్యం చేసిన ప్రపంచం, తరువాత వాటి తీవ్రతను ఎదుర్కొంది. చిన్న సమస్యలను పట్టించుకోకపోతే, అవి పెద్ద సమస్యలుగా మారడం ఖాయం.ఇప్పటికైనా అధికారులు స్పందించి, నెల్లూరు పాలెం సర్కిల్‌లో పరిస్థితిని సమీక్షించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజల ఆవేదన ఆగ్రహంగా మారే అవకాశాలు లేకపోలేదు.

# వికలాంగులను ఆదరించడం అందరి బాధ్యత.




నెల్లూరు (వుదయం ప్రతినిధి) మార్చి 22వ తేదీ డాక్టర్ బి.డోలా సుస్మిత,దంత వైద్య నిపుణురాలు.
వికలాంగులను, అనాధలను, అభాగ్యులను, నిరాశ్రయులను ఆదరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రముఖ దంత వైద్య నిపుణురాలు డాక్టర్ బి. డోలా సుస్మిత అన్నారు. బుజబుజనెల్లూరులోని జిల్లా పి.ఎం.పి కార్యాలయం నందు జరిగిన నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పుట్టినరోజులు, పెళ్లిరోజులు మనం ఎంత ఘనంగా చేసుకున్న మనకు మాత్రమే తృప్తి కలుగుతుందని. ఆ విధంగా కాకుండా వికలాంగులతో జరుపుకుంటే ఆనందంగా ఉంటుందని ఆమె అన్నారు. ఇలాంటి శుభకార్యాలు అనాధలతో చేసుకోవడం సంతోషదాయకమన్నారు. సమాజంలో ప్రస్తుతం ఆదరించే తత్వం తగ్గిపోయిందని, ఆదాయం పెంచుకునే మార్గాల కోసం అన్వేషిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ 58 వ పుట్టినరోజు సందర్భంగా అతని పుట్టినరోజుతో పాటు ఇతర కార్యక్రమాలు కూడా అతను బాధితులతోనే ఏర్పాటు చేసుకోవడం చాలా కాలం నుంచి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ ఈరోజు తన 58 వ పుట్టినరోజు సందర్భంగా కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని నక్షత్ర వికలాంగుల సేవా సమితి వారికి కావలసిన నిత్యావసర వస్తువులు అందివ్వడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కూడా బాధితుల ఆదుకునేందుకు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అందులకు నిత్యావసరాలు వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు కౌన్సిల్ మెంబర్ అనుముల జయప్రకాష్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కుడుముల సుబ్బారావు, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్బాషా, జిల్లా పీ హెచ్ పీ నాయకులు గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, బి. శంకర్రావు కే. రామ రాఘవయ్య, మహాభారత్ సత్యం, ఎస్. మధుసూదన్ రావు, ఎస్. నాగరాజు, మహేష్ సాయి, రవి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పది

### తిరుపతి పట్టణంలో మెగా కంటి వైద్య శిబిరం

### మెగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎం. వి.రావు. ఫౌండేషన్., ఆర్తల అల్లయ్య చారిటబుల్ ట్రస్ట్, ఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్






గూడూరు,మార్చి 22, వుదయం ప్రతినిధి:
తిరుపతి పట్టణంలోని విశ్వం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ లో ఆదివారం నెల్లూరు జిల్లా కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి. రావు ఫౌండేషన్, తిరుపతి పట్టణానికి చెందిన అర్థలా అల్లెయ్య చారిటబుల్ ట్రస్ట్, ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ఏకమై నూతన సేవా కార్యక్రమాలకు, ఒరవడికి శ్రీకారం చుట్టారు. గత 18 సంవత్సరాలుగా నిస్వార్థంగా స్వచ్ఛందంగా నిరుపేద వర్గాలకు11,004 సేవలు అందిస్తూ, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఎం.వి. రావు ఫౌండేషన్, చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ సహకారంతో తన తోటి చారిటబుల్ ట్రస్ట్ అయిన తిరుపతి పట్టణానికి చెందిన ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్, ఆర్తల అల్లయ్య చారిటబుల్ ట్రస్ట్ ఏకమై మమేకమై తిరుపతి పట్టణంలోని జీవకోన ప్రాంతంలో ఉన్న విశ్వం ఉన్నత పాఠశాల నందు ఆ పాఠశాల డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డి చేతుల మీదగా జ్యోతి ప్రజలవన చేసి ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ముందుగా జ్యోతి ప్రజలవన చేసిన అనంతరం స్వర్గీయ విద్యాప్రదాత, ముప్పవరపు వెంకటేశ్వరరావు, శ్రీమతి ఆదిలక్ష్మి చిత్రపటాలకు దీపారాధన చేసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎం.వి. రావు ఫౌండేషన్ నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆహుతులను అలరించారు.తదుపరి గూడూరు పట్టణానికి చెందిన మేడి పల్స్ రక్తానిది కేంద్రం ద్వారా రక్తదాత నుంచి రక్తాన్ని సేకరించారు.
తిరుపతి పట్టణానికి చెందిన వాసన్ ఐ కేర్ వైద్యశాల ఆధ్వర్యంలో కంటి సమస్యలతో బాధపడే వారికి కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి వారిలో కంటి ఆపరేషన్ అవసరమైన వారికి వారి ఆసుపత్రి తరలించారు.అదేవిధంగా దృష్టిలోపం ఉన్నవారికి కంటి అద్దాలు మంజూరు చేశారు. ఎం.వి.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్వం హైస్కూల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు సీజనల్ వ్యాధులు సోకకుండా హోమియో మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి పట్టణంలోని రక్త దాతలు, జీవకోన ప్రాంతంలోని ప్రజలు,స్థానిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచిత సేవలను పొందారు.
అందరూ ఈ కార్యక్రమానికి నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ ముగ్గురు స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టిన ఈ కార్యక్రమాలు విజయవంతం కావాలని అభినందించారు.
ఈ కార్యక్రమంలో విశ్వం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ ట్ డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డి, ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, ఆర్తల. అల్లయ్య చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, కే 7 ఇన్ఫోటెక్ సీఈఓ ఆర్తల కేశవులు, వార్తల అన్నయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ధన్యవాణి, ఎస్,ఆర్, చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సంధ్యారాణి, సినీ నటుడు ప్రముఖ కొరియోగ్రాఫర్ నరేష్ టిట్ల బాయ్, గూడూరు మెడిపల్స్ రక్తనిధి కేంద్రం ఇంచార్జ్ ఎం సురేష్, వాసన్ ఐ కేర్ మేనేజర్ అల్తాఫ్ భాష, కీర్తి, పూజిత,బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్
సాయి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జన్నారం మండలంలో ఆకస్మికంగా పర్యటించిన కలెక్టర్

జన్నారం, మార్చ్ 22(వుదయం విలేకరి) ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం సాయంత్రం జన్నారం మండల కేంద్రంలో గల ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మికంగా సందర్శించారు.తరగతి గదులు, వంటశాల, భోజనశాల,
నిత్యావసర సరుకుల నిల్వలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, హాజరు పట్టికలు, వసతి గదులు, పరిసరాల పరిశుభ్రత పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా పోషక విలువలతో కూడిన మెనూ అమలు చేయడం జరుగుతుందని, శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చంద్రయ్య, స్థానిక తహసిల్దార్ రామ్మోహన్,ఆర్ ఐ గంగరాజా, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి,అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ తాళమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

గూడూరు,(వుదయం ప్రతినిధి )మార్చి 22
గూడూరు పట్టణ శివారులో వెలసియున్న గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం గూడూరు పట్టణం పరిసర ప్రాంతాల నుండి భక్తులు అమ్మవారికి నైవేద్యంగా పొంగళ్లను అర్పించి, అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు సేకరించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ కమిటీ చైర్మన్ చిట్టెం శ్రీనివాసులు గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు నిర్వాహకులు పర్యవేక్షించారు.

## జన్నారం మండలంలో ఆకస్మికంగా పర్యటించిన కలెక్టర్



జన్నారం, మార్చ్ 22(వుదయం విలేకరి) ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం సాయంత్రం జన్నారం మండల కేంద్రంలో గల ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మికంగా సందర్శించారు.తరగతి గదులు, వంటశాల, భోజనశాల, నిత్యావసర సరుకుల నిల్వలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, హాజరు పట్టికలు, వసతి గదులు, పరిసరాల పరిశుభ్రత పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా పోషక విలువలతో కూడిన మెనూ అమలు చేయడం జరుగుతుందని, శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు.నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చంద్రయ్య, స్థానిక తహసిల్దార్ రామ్మోహన్,ఆర్ ఐ గంగరాజా, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి,అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఏం సి డైరెక్టర్ పై దాడి



కావలి, మార్చి 22, వుదయం ప్రతినిధి:
కావలి పట్టణంలో ఆదివారం సాయంత్రం తుమ్మలపెంట రోడ్డు లోని ఒక దాబా దగ్గర తెలుగుదేశం పార్టీ కావలి ఏఎంసి డైరెక్టర్ పవన్ కుమార్ ను పలువురు గుర్తు తెలియని రీతిలో వచ్చి డాడీ చేశారు. అదే పార్టీ నేతలు దాడి చేసి వెళ్ళారనే విమర్శలు చేస్తున్నారు. ఆర్యవైశ్యులు ఇద్దరు వ్యక్తులు అత్యంత దారుణంగా కిందపడేసి కాళ్లతో చేతులతో కొట్టి తీవ్రంగా గాయపరిచారు అని తెలుస్తుంది. ఈ హత్యా ప్రయత్నం సంఘటనతో కావలి తెలుగుదేశం పార్టీలో ఏ స్థాయిలో తీవ్ర విభేదాలు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని పలువురు కావలి పట్టణవాసులు చర్చించుకుంటున్నారు. ఏదైనా సమస్య ఉంటే కూర్చొని సామరస్యంగా మాట్లాడుకోవాల్సింది పోయి ఈ విధంగా రౌడీయిజం చేయడం భయభ్రాంతులకు గురి చేయటం చాలా బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఈ విషయంను తీవ్రంగా పరిగణలోకి తీసుకొని నిందితులను తీవ్రంగా శిక్షించాలని శాంతి భద్రతలను కాపాడాలని రౌడీయిజాన్ని అణిచివేయాలని కావలి నియోజకవర్గ ప్రజలు, ఆర్యవైశ్య సమాజం కోరుతున్నారు. బాధిత వ్యక్తిని చికిత్స నిమిత్తం కావలి ఏరియా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు.

# తెలంగాణ బడ్జెట్.. మోసపూరిత బడ్జెట్

- భారీ బడ్జెట్ అంటూ ప్రభుత్వ గొప్పలు
- రెండేళ్లుగా తెలంగాణ ప్రజలకు సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగ పడని బడ్జెట్
- కోట్ల బడ్జెట్ ఎక్కడి కెళుతుంది.దీని పై సీఎం సమాధానం చెప్పాలి
- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**వికారాబాద్: వుదయం ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటూ, గత రెండు రోజుల క్రితం,ముచ్చటగా మూడవసారి, 3లక్షల కోట్ల పై చిలుకు తో,ప్రవేశ పెట్టిన భారీ బడ్జెట్, అంకెల గారడని, పేపర్లో చూడడానికి మాత్రమే తప్ప , సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగ పడదని, పేద ప్రజలను మోసం చేసే, మోసపూరిత బడ్జెటని, కోట్ల రూపాయల బడ్జెట్ పై సీఎం సమాధానం చెప్పాలని వికారాబాద్ జిల్లా, కొడంగల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ నుద్దేశించి ఎద్దేవా చేశారు. ఆదివారం కొడంగల్ మున్సిపల్ కేంద్రం లోని న్యాయవాది మధు సూధన్ రెడ్డి స్వగృహం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు.గత రెండేళ్లలో తెలంగాణ ప్రభుత్వం మూడు పర్యాయయాలు లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టి, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించి ,మొండి చెయ్యి చూపిందని , సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వా నుద్దేశించి,మాజీ ఎమ్మెల్యే దుయ్యబట్టారు. కేవలం ఉచిత బస్సు కే ప్రభుత్వ హామీలు పరిమిత మయ్యాయని మాజీ ఎమ్మెల్యే మండి పడ్డాడు. ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు, యువత కు రెండు లక్షల ఉద్యోగాలు,రాజీవ్ వికాసం,వికలాంగులకు మరియు వృద్ధులకు పింఛన్ల పెంపు, మహిళ లకు స్కూటీలు,2500 గృహ లక్ష్మి పథకం ఇలా అనేక అలవి కానీ మోసపూరిత హామీలు ఇచ్చి, ప్రజలను వంచించి,సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె నెక్కిందని మాజీ ఎమ్మెల్యే మండిపడ్డాడు.నేటికి కనీసం తన సొంత నియోజకవర్గం ,కోడంగల్ లో సైతం ,ఇచ్చిన హామీలు అమలు చేయక ,తనను గెలిపించిన ప్రజలను సైతం సీఎం మోసం చేశాడని, అందుకే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీ బడ్జెట్ తప్ప, తెలంగాణ ప్రజలకు ఉపయోగ పడేది కాదని,మాజీ ఎమ్మెల్యే మరోమారు నొక్కి వక్కాణించారు. తరుచూ నిర్వహించే అధికారుల సమీక్ష సమావేశం లో,ఇసుక అక్రమ రవాణా పై,సంభందిత జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ ని బాద్యులను చేస్తూ సస్పెండ్ చేస్తానంటూ సీఎం చేసిన ప్రకటన పై మాజీ ఎమ్మెల్యే పట్నం తీవ్రంగా స్పందించారు. సీఎం సొంత నియోజకవర్గం లోనే, సీఎం అండ తో, అతడి సోదరుడు తిరుపతి రెడ్డి అండతో ,వారి అనుచరులు, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతూ, కోట్ల రూపాయలు దోచుకొని తింటున్నారని ,మాజీ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు చేశాడు.వీరికి సంభందిత అధికారులు సైతం వత్తాసు పలుకుతుండగా,బొంరాస్ పేట్, మద్దూరు,తదితర ప్రాంతాల్లో, ఇసుక మాఫియా ,ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతూ, కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని, దీంతో తాము నిర్మించిన చెక్ డ్యాములు మొత్తం ఖాళీ అయ్యాయనీ మాజీ ఎమ్మెల్యే తీవ్ర ఆరోపణలు చేశారు.ఇచ్చిన ప్రకటనకు కట్టుబడి, సీఎం, జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ ని సస్పెండ్ చేసే దమ్ము ఉందా అంటూ సూటిగా సీఎం నుద్దేశించి,మాజీ ఎమ్మెల్యే ప్రశ్నించాడు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 3లక్షల కోట్ల పై చిలుకు బడ్జెట్ తెలంగాణ ప్రజలకు చేరేలా, ,ప్రభుత్వం మెడలు వంచి, సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా,ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తామని మాజీ ఎమ్మెల్యే తెలుపుతూ లేనిచో పోరాటాలు తప్పవని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కొడంగల్ బారాస మండల దామోదర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మధు సుధన్ యాదవ్, మెట్లకుంట pacas మాజీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ



**మక్తల్ మార్చి 22( వుదయం ప్రతినిధి)** ఉట్కూర్ మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో కమ్యూ నిటీ హాల్ నిర్మాణానికి ఎంపీ డి కే అరుణ మంజూరు చేసి న 10లక్షల వ్యయంతో ఆది వారం ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ జి. నింగిరెడ్డి సర్పంచ్ రేణుకా భరత్,మాజీ జెడ్పీటీసీలు అరవింద్, సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాధా కృష్ణగౌడ్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10 లక్షల నిధు లు కేటాయించిన ఎంపీ డి కే అరుణ కు కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్రమేష్,జనార్ధన్ రెడ్డి, నర్సింహ గౌడ్,రమేష్, లక్ష్మారెడ్డి,మంగమ్మ తది తరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో యువ గర్జన

### సీఎం రేవంత్ రెడ్డి పర్యటనపై బీఆర్ఎస్ నిప్పులు



**సిద్ధిపేట, (రంగదాంపల్లి) మార్చి 22 (వుదయం ప్రతినిధి)** సిద్ధిపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా రాజకీయ సెగలు రేగాయి. నర్మెట్టలో జరిగిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి - యువజన విభాగాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రంగదాంపల్లి అమరవీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ యువజన నాయకులు బత్తుల ఆకాష్ నేతృత్వంలో యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా బత్తుల ఆకాష్ మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ మార్గదర్శకత్వంలో, మాజీ మంత్రి హరీష్ రావు అహర్నిశలు శ్రమించి ఈ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సాకారం చేశారని గుర్తు చేశారు. "కష్ట పడి ప్రాజెక్టును నిర్మించింది హరీష్ అన్న అయితే, కేవలం రిబ్బన్ కట్ చేయడానికి వచ్చిన రేవంత్ రెడ్డి ఒక 'కటింగ్ మాస్టర్' లా వ్యవహరిస్తున్నారు" అని మండిపడ్డారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, ఫ్యాక్టరీ నిర్మాణకర్త అయిన హరీష్ రావు ఫోటోను కనీసం ఫ్లెక్సీల్లో కూడా ఉంచక పోవడం దుర్మార్గమని యువజన విభాగం ధ్వజమెత్తింది. నిరసనకారులు "సీఎం డౌన్ డౌన్", "ఖబర్దార్ రేవంత్ రెడ్డి" అంటూ నినాదాలతో హోరెత్తించారు.

## ప్రజలకు మాట ఇచ్చి నిలబెట్టుకున్న కౌన్సిలర్ కాకర్ల



**నారాయణపేట టౌన్ మార్చి 22( వుదయం ప్రతినిధి)** గత మున్సిపల్ ఎన్నికల్లో మూడో వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేసిన కాకర్ల నారాయణమ్మ ప్రజలకు మాట ఇచ్చి నిలబెట్టుకున్నారు. ఆదివారం నారాయణపేట మూడో వార్డులో తన సొంత ఖర్చుతో గుంతలమైన రోడ్లను మట్టి వేసి రోడ్డును బాగు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు తాను గెలిచిన వెంటనే వార్డులో గుంతలమైన రోడ్లను మట్టి వేసి బాగు చేయిస్తానని మాట ఇవ్వడంతో రోడ్లకు మరమ్మత్తు చేయించినట్లు ఆమె తెలిపారు.దీంతో కాలనీవాసులు తన దృష్టికి తీసుకురావడంతో కాలనీలో గుంతలమైన రోడ్డును మట్టి వేసి గుంతలను పూడ్చి రోడ్డును వేయించినట్లు ఆమె తెలిపారు.

## గణేష్ గడ్డ దేవాలయంలో భజన కార్యక్రమం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి వుదయం.** రుద్రారం గ్రామంలోని శ్రీ గణపతి శివరామ భజన మండలి అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా భజన మండలి ఏర్పాటు సందర్భంగా భక్తులకు ఆహ్వానం తెలుపుతూ ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయ ప్రాంగణంలో భక్తి భావంతో జరిగింది. ఈ సందర్భంగా భజన మండలి సభ్యులు భక్తి గీతాలు, భజనలు నిర్వహించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వడ్ల పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి ముక్కగాళ్ల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బి మల్లేశం, ఏ శివకుమార్, సంయుక్త కార్యదర్శులు రమేష్, పుర ప్రభు, గడ్డ విశ్వనాథం, ఎం బాబురావు, కోశాధికారి గాండ్ల సత్యనారాయణ, ప్రచార కార్యదర్శులు ఆకుల సత్తయ్య, ఎం నాగిరెడ్డి, కార్యదర్శులు కే మొగులయ్య, చెరుకుపల్లి శ్రీనివాస్, పల్లటి కృష్ణ, పి శ్రీనివాస్, వనం నర్సిములు, వడ్ల గోపాల్, రాంనారాయణ పటేల్, పి అశోక్, ఎం నిరంజన్, వడ్ల హరీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గద్వాలలో నూతన చలివేంద్రం ప్రారంభం



**గద్వాల మార్చి 22 (వుదయం ప్రతినిధి)** గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఆయన కుమారుడు యువ నాయకుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించారు మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు తదుపరి ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం చలివేంద్రంలో ఏర్పాటు చేసిన చల్లని తాగునీటిని పరిశీలించి ప్రజలకు స్వయంగా నీటిని అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన కుమారుడి జన్మదినం సందర్భంగా ఆర్భాటాలకు దూరంగా ఉండి ప్రజలకు ఉపయోగపడే విధంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులను వృథా ఖర్చులతో కాకుండా పేద ప్రజలకు విద్యార్థులకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి వేణుగోపాల్ మాజీ ఎంపీపీ రాజారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు నాగులు యాదవ్ చంద్రశేఖర్ ఎం.కె. సత్యం తదితరులు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవ వేడుకలకు ఆహ్వానం

**సంగారెడ్డి వుదయం :** వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమం 29 ఆదివారం ఉదయం 11 గంటలకు సంగారెడ్డి పట్టణంలోని పీఎస్ఆర్ గార్డెన్స్, పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా క్రమశిక్షణ కమిటీ పెద్దలు శ్రీ అడికే జగదీశ్వర్, జిల్లా గౌరవ సలహాదారులు అన్నిశెట్టి జయప్రకాశ్, సదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు గందిగా రాజు, శెట్టి విజయకుమార్‌లను ముఖ్య అతిథులుగా ఆహ్వానించారు. ఈ వేడుకల్లో వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ, ప్రధాన కార్యదర్శి గొర్రెగట్టు శారదతో పాటు పలువురు మహిళలు సమాజ సభ్యులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మహిళల సాధికారత, సామాజిక అభివృద్ధిలో వారి పాత్రపై చర్చలు, సన్మాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

## బసవ దేవాన్ష్ నూతన వస్త్రధారణ కార్యక్రమం



**సంగారెడ్డి వుదయం** వీరశైవ లింగాయత్ సమాజానికి చెందిన రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పాసారం శ్రీనివాస్ కుమారుడు బసవ దేవాన్ష్ నూతన వస్త్రధారణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు పలువురు ప్రముఖులు, సమాజ నాయకులు హాజరై బాలుడికి ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర నాయకులు అడికే జగదీశ్వర్, బద్రీనాథ్, శ్రీశైలం, రిటైర్డ్ ఎమ్మార్వోల సంఘం మాజీ అధ్యక్షులు శివప్రసాద్, జిల్లా సలహాదారులు అన్నిశెట్టి జయప్రకాష్ హాజరై బసవ దేవాన్ష్ కు ఆశీస్సులు అందించారు. అలాగే సదాశివపేట పట్టణ అధ్యక్షులు గందిగారాజు, జిల్లా కోశాధికారి సంతోష్ పాటిల్, బత్తుల శ్రీనివాస్, యువజన అధ్యక్షులు బుగ్గనగారి మల్లికార్జున్, మున్సిపల్ కౌన్సిలర్ నాయకోటి నవీన్, పట్లోళ్ల శేఖర్, శంకర్, మధు శేఖర్, సిదర్ కేర్ సతీష్, శాంతి కుమారు, రాజ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పంపల్లిలో మిన్నంటిన శివరామనామస్మరణ



**మరికల్ మార్చి 22 ( వుదయం ప్రతినిధి)** మరికల్ మండల కేంద్ర పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో ఆదివారం శివ రామ నామ జప గీత జ్ఞాన యజ్ఞం వైభవంగా ప్రారంభించారు గ్రామస్తులు అందరూ ఈ హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు పూజలలో పాల్గొన్న భక్తులు స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## బీజేపీ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం



**నారాయణపేట టౌన్ మార్చి 22( వుదయం ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ నారాయణపేట జిల్లా లోపండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026 జిల్లా కార్యశాల జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య వక్తలు విద్యాసాగర్ రెడ్డి , సోల్కర్ ,సీనియర్ నాయకులు బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజి ,రాష్ట్ర నాయకులు రతంగ్ పాండు రెడ్డి, బీజేపీ నారాయణపేట జిల్లా ఇంచార్జ్ బొక్క బలరెడ్డి ,బీజేపీ కొడంగల్ నాయకులు పూనమ్ చంద్ లాహోటి ,బంటు రమేష్, బీజేపీ నారాయణపేట మున్సిపల్ చైర్మన్ కొండ శ్వేతా, వైస్ చైర్మన్ మంజుల రెడ్డి ,ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, జిల్లా పదది కారులు,మండల అధ్యక్షులు, సర్పంచులు , వార్డ్ మెంబర్ల, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉపయోగపడని బడ్జెట్ ఇది

### గద్వాలలో కాంగ్రెస్ బడ్జెట్ పై బీఆర్ఎస్ ఆగ్రహం



**గద్వాల మార్చి 22 (వుదయం ప్రతినిధి)** గద్వాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత బాసు హనుమంతు నాయుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 రాష్ట్ర బడ్జెట్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ బడ్జెట్ అంకెల గారడీ తప్ప ప్రజలకు ఉపయోగపడే విధంగా లేదని ఆయన ఆరోపించారు బడుగు, బలహీన వర్గాలు, ముఖ్యంగా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలకు ఈ బడ్జెట్ న్యాయం చేయలేదని పేర్కొన్నారు. బీసీలకు ప్రతి సంవత్సరం ₹20 వేల కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, మూడు బడ్జెట్లలో కలిపి కేవలం ₹33,116 కోట్లు మాత్రమే కేటాయించిందని విమర్శించారు. ప్రస్తుత బడ్జెట్‌లో బీసీలకు ₹12,511 కోట్లు మాత్రమే కేటాయించడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు రైతుల విషయంలో కూడా ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. ఎకరాకు ₹15 వేల రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి, బడ్జెట్‌లో కేవలం ₹18 వేల కోట్లు మాత్రమే కేటాయించడం ద్వారా రైతులను మోసం చేసిందన్నారు. రూ.3.24 లక్షల కోట్ల భారీ బడ్జెట్ అని ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రయోజనం కలిగే చర్యలు కనిపించడం లేదన్నారు. ఈ బడ్జెట్‌లో స్పష్టత, విజన్ లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందంజలో ఉండగా, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో వెనుకబడుతోందని ఆయన విమర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ సహా పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ ప్రజా ప్రతినిధులకు సన్మానం

**సంగారెడ్డి వుదయం** సంగారెడ్డి లోని ముదిరాజ్ సంఘ భవనంలో పట్టణ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ముదిరాజ్ ప్రజాప్రతినిధులలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణ తో పాటు కౌన్సిలర్లు సర్పంచ్ లకు ఘనంగా సన్మానం చేశారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు మాట్లాడుతూ.. ముదిరాజ్ లు రాజకీయంగా మరింత ఎదగాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు గెలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పోతిరెడ్డిపల్లి లో ముదిరాజ్ సంఘ భవనం కోసం కృషి చేద్దామని చెప్పారు.

అనంతరం సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అంజమ్మ తో పాటు కౌన్సిలర్లు సర్పంచ్ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్, అధ్యక్షుడు జనార్ధన్, ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, కోశాధికారి ప్రభాకర్, నాయకులు కోట్లపూర్ శ్రీనివాస్, పూజారి ప్రభాకర్, తిరుమల్, సాయి బాషా, సుగుణాకర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీకి ఆహ్వానం

**సంగారెడ్డివుదయం** సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం మార్చి 29, 2026 ఆదివారం ఉదయం 11 గంటలకు పీఎస్ఆర్ గార్డెన్స్, పోతిరెడ్డి పల్లి చౌరస్తాలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ ఎంపీ సురేష్ సెట్కార్ ముఖ్య అతిథిగా హాజరవుతారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు, మాజీ ఎంపీపీ హనుమంతరావు పాటిల్, తాలూకా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శివ కుమార్, మండల అధ్యక్షులు,, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం

**నారాయణపేట టౌన్ మార్చి 22( వుదయం ప్రతినిధి)** వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గీత మల్టి స్పెషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడంతో డాక్టర్ గీత విశ్వనాథ్ దంపతులను కౌన్సిలర్ రాఘవేంద్ర ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం సివిల్ లైన్ లో ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని అయన ప్రార ంభించారు. ఈ స ంద ర్భంగా మాట్లాడుతు ఎండలు ఎక్కువ అవుతున్నందున పేదలతోపాటు ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేయడం పుణ్యసార్థకమని ప్రతి వార్డులో ప్రధాన కూడలిలో చలివెంద్రాలు ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థ లు ముందుకు రావాలని అన్నారు. అనంతరం ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గీత ప్రఖ్యాత ల్యాప్రో స్కోపిక్ సర్జన్ విశ్వ నాథ్ మాట్లాడుతు మంచినీరు నిమ్మరసం మజ్జిగ కొబ్బరి నీళ్లు లాంటివి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ థౌసిప్ ,సునీల్ సిబ్బంది రామకృష్ణ చరణ్ పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీకి అభినందనలు

### నందు నామాజీ

**నారాయణపేట మార్చి 22( వుదయం ప్రతినిధి)** ప్రజాస్వామ్య భారత దేశంలో అత్యధిక కాలం పాలించిన ప్రజా నాయకుడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ రికార్డు సృష్టించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయ వాది నందు నామాజీ ప్రధాని నరేంద్రమోడీ కి ఒక ప్రకటన లో అభినందనలు తెలిపారు.నరేంద్రమోడీ సీఎం,పి ఎం గా మార్చి 22 ఆదివారం నాటికి ప్రభుత్వం అధినేతగా 8 వేల931 రోజులు పూర్తి చేసుకోవడం గర్వకారణం అన్నారు.ఇది వరకు సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామిల్లింగ్ పేరున ఉన్న 8వేల930 రోజుల రికార్డును ప్రధాని మోదీ అధిగమించారని అన్నారు. అక్టోబర్ 7,2001న మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రస్తానం ప్రారంభించి 13 ఏళ్లపాటు తిరుగులేని నాయ కత్వాన్ని అందించి 2014 లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి మూడు సార్లు వరుసగా లోకసభ లో విజయం సాధించి రికార్డు సృష్టించడం దేశ ప్రజల సౌభాగ్యమ న్నారు.



## ఘనంగా జన్మదిన వేడుకలు


**సదాశివపేట వుదయం** సదాశివపేట మండలంలోని తంగేడుపల్లి గ్రామం జంగమయ్య గుట్టలోని బిల్వ లింగేశ్వర స్వామి ఆశ్రమంలో శ్రీ శ్రీ శ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి వారి 31వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ వేడుకలకు నాలుగు రాష్ట్రాల నుండి పీఠాధిపతులు, భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారికి ఆశీస్సులు అందించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ జిల్లా సమాజం అధ్యక్షులు పల్లి నరసింహులు, గౌరవ అధ్యక్షుడు అన్నిశెట్టి జయప్రకాశ్, సమాజం సభ్యులు చంద్రశేఖర్, కోశాధికారి సంతోష్ పాటిల్, మల్లికార్జున్, గదిలో రాజు, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రాంతీయ భక్తులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

## నేడు జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజావాణి పునఃప్రారంభం




**గద్వాల మార్చి 22 (వుదయం ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ సోమవారం నుండి పునఃప్రారంభం కానుంది. ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించనున్నారు గత సోమవారం జనాభా గణన శిక్షణ కార్యక్రమం నిర్వహణ కారణంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయబడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తిరిగి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు ఇకపై జిల్లాలోని అన్ని మండల తహసిల్దార్ కార్యాలయాల్లో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రజలు తమ సమస్యలు, వినతిపత్రాలను సంబంధిత కార్యాలయాల్లో సమర్పించుకోవచ్చని అధికారులు తెలిపారు.

## హైదరాబాద్ సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు




**సంగారెడ్డి వుదయం.** హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శ్రీ సజ్జనార్ గారిని జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం మాజీ ప్రధాన కార్యదర్శి అన్నిశెట్టి జయప్రకాశ్, సదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు గందిగా రాజు మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సమాజానికి సంబంధించిన సమస్యలు, కార్యక్రమాలు మరియు అభివృద్ధి అంశాలపై కమిషనర్‌కు వివరించారు. సమాజానికి అవసరమైన సహకారం అందించాలని వారు వినతి చేశారు. అదేవిధంగా, సామాజిక సమైక్యతను కాపాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నందుకు కమిషనర్ సజ్జనార్ ను వారు అభినందించారు.

## కాంగ్రెస్ ప్రకటించిన పథకాలకు బడ్జెట్‌లో నిధులు శూన్యం



**వికారాబాద్ జిల్లా (వుదయం ప్రతినిధి ) మార్చి 22,** పరిగి నియోజకవర్గం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తన నివాసం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రకటించిన పథకాలకు అధికారంలో వచ్చిన తర్వాత ఏ బడ్జెట్ లోను నిధులు సమకూర్చలేదని బిసి ఎస్సి సబ్ ప్లాన్స్ కు మరియు మైనారిటీలకు మరియు డిక్లరేషన్ల పేరుతో ప్రజలను మభ్య పెట్టారని దానికి ఇప్పటివరకు ఎటువంటి నిధులు ప్రకటించలేదని అన్నారు. ఎన్నికలకు ముందు ప్రకటించిన విధంగా పెన్షన్లలో పెరుగుదల లేదు రైతు భరోసా అధికారంలోకి వచ్చి కేవలం ఒకేసారి మాత్రమే ఇచ్చారని తెలియజేశారు. రాకంచెర్ల ఇండస్ట్రియల్ కారిడార్ సగమే పూర్తయిందని మోమిన్ పెట్ ఇండస్ట్రియల్ కారిడార్ కూడా ఖాళీగానే ఉందని అవి విడిచిపెట్టి కాలాపూర్ రాపోల్ పంట భూములను తీసుకొని రైతులను గోసపెడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లు, గడ్డమీద శ్రీనివాస్, రవి, భాస్కర్, మాజీ ఎంపీపీ అరవింద్ రావు, బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, సందీప్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల




**మహబూబ్ నగర్ మార్చి 22( వుదయం ప్రతినిధి)** యాసంగి సీజన్ కు రైతు భరోసా మొదటి విడత నిధులు మహబూబ్ నగర్ జిల్లా రైతులకు సి. ఎం.రేవంత్ రెడ్డి ఆదివారం విడుదల చేశారు. సిద్ధి పేట జిల్లా లో నర్మెట్ట లో రైతు భరోసా మొదటి విడత విడుదల కార్యక్రమంను వి.సి.యూనిట్ ద్వారా మహబూబ్ నగర్ జిల్లాలో 48 రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం వీక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రైతు సంక్షేమం కు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి సి. ఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం సిద్ధి పేట జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా నంగునూరు మండలం నర్మెట్ట లో కొత్తగా నిర్మించిన ఆయిల్ ఫాం ప్యాక్టరీ సి.ఎం. రేవంత్ రెడ్డి ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో యాసంగి సీజన్ కు పెట్టుబడి సాయంగా రైతు భరోసా విధులు మంత్రులతో కలిసి విడుదల చేశారు.రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులకు 9 వేల కోట్ల రూ.లు విడతలు వారీగా రైతుల ఖాతాల్లో 45 రోజుల్లో జమ చేయనున్నట్లు తెలిపారు.ఆదివారం మొదటి విడత 3590 కోట్ల రైతు భరోసా విడుదల చేసినట్లు తెలిపారు.రైతులు పంట మార్పిడి చేయాలని కూరగాయలు,జొన్నలు తదితర పంటలు పండించాలని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో 48 రైతు వేదికల్లో రైతు భరోసా నిధులు విడుదల కార్యక్రమం ను ప్రత్యక్షంగా వి.సి.యూనిట్ ద్వారా రైతులు వీక్షించారు. రాజా పూర్ మండలం లో రంగారెడ్డి గూడ గ్రామంలో రైతు వేదిక నుండి జిల్లా వ్యవసాయ అధికారి బొవోల్ల వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 2 లక్షల 15 వేల 923 మంది రైతులకు ఎకరం కు 6 వేల రూల చొప్పున మొదటి విడతగా వారి ఖాతాల్లో సోమవారం జమ కానున్నట్లు వెల్లడించారు. కార్యక్రమం లో మండల వ్యవసాయ విస్తరణ అధికారి దీపిక, రంగారెడ్డిగూడెం సర్పంచ్ కాటేపగ రేవతి ఆనంద్, గుండ్ల పొట్లపల్లి సర్పంచ్ మడమోని మాసయ్య, అగ్రహారం పొట్లపల్లి సర్పంచ్ ఆలోనిపల్లి అనిత సత్యనారాయణ, ఖానాపూర్ సర్పంచ్ పూజారి శేఖర్, వివిధ గ్రామాల వార్డు సభ్యులు రైతులు వెంకటయ్య, యాదయ్య అంతయ్య, ఆంజనేయులు,వెంకట్రాములు పాల్గొన్నారు.

